శివోహం..

కార్తీక మూడో సోమవారం సందర్భంగా శైవక్షేత్రాలన్నీ భక్తులతో రద్దీగా మారాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు క్యూకట్టారు. పుణ్య స్నానాలు ఆచరించి భక్తిశ్రద్ధలతో శివుడికి అభిషేక పూజలు చేశారు. ఆలయ పరిసరాలన్నీ శివనామస్మరణతో మారుమ్రోగాయి. భక్తులకు ఇబ్బంది లేకుండా కమిటీ సభ్యులు, దేవదాయశాఖ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. టెక్కలి మండలం రావివలస ఎండలమల్లికార్జునస్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఇక్కడ డీఎస్పీ బాలచంద్రారెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.


కవిటిలో పూజలందుకుంటున్న చంద్రశేఖర స్వామి


టెక్కలి: రావివలస మల్లన్న ఆలయం ప్రాంగణం వద్ద భక్తజనం


నందిగాం ఉమాఅగస్త్యేశ్వరస్వామిని దర్శించుకుంటున్న భక్తులు


కంచిలి: పెద్దకొజ్జిరియాలో రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ


ఇచ్ఛాపురం రూరల్: ఈదుపురం ఇందుకేశ్వర ఆలయంలో భక్తుల పూజలు


టెక్కలి: రావివలస ఎండల మల్లన్నకు కుటుంబ సమేతంగా పూజలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి


టెక్కలి: ఎండల మల్లన్న సన్నిధిలో భక్తులకు ప్రసాద వితరణ చేస్తున్న సంతబొమ్మాళి జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి దంపతులు


టెక్కలి రూరల్: కె.కొత్తూరులోని కాశీ విశ్వేశ్వర స్వామి తీరువీధి


కంచిలి: పెద్దకొజ్జిరియాలో రామలింగేశ్వరస్వామిని దర్శించుకుంటున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు దంపతులు


కోటబొమ్మాళి: కొత్తపేట శివకేశవ ఆలయంలో భక్తులతో రద్దీ


కాశీబుగ్గ: టెక్కలి మండలం రావివలస ఎండలమల్లికార్జున స్వామికి పూజలు చేస్తున్న మంత్రి సీదిరి అప్పలరాజు సతీమణి శ్రీదేవి

క్లుప్తంగా

భక్తులకు ప్రసాదం వితరణ


ఇందిరాగాంధీ జంక్షన్ వద్ద ప్రసాదాన్ని పంచుతున్న వ్యాపారులు

టెక్కలి రూరల్: కార్తీక మూడో సోమవారం సందర్భంగా రావివలస ఎండల మల్లికార్జున స్వామిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు దారిపొడుగున ప్రసాదం, మంచినీటిని దాతలు పంపిణీ చేశారు. టెక్కలిలోని ఇందిరా గాంధీ జంక్షన్ వద్ద స్థానిక వ్యాపారులు భక్తులకు పులిహోరాను పంపిణీ చేశారు. అలాగే అంబేడ్కర్ జంక్షన్, గోపినాథపురం, రావివలస సమీపంలో భక్తులకు స్థానికులు ప్రసాదాన్ని వితరణ చేశారు.

విద్యార్థినులకు దుప్పట్లు పంపిణీ


విద్యార్థినులకు దుప్పట్లు అందజేస్తున్న దృశ్యం

కంచిలి: జాడుపూడి గ్రామంలోని కేజీబీవీలో చదువుతున్న తల్లిదండ్రుల్లేని 50 మంది విద్యార్థినులకు ఎస్‌జీఎఫ్ స్వచ్ఛంద సంస్థ సోమవారం దుప్పట్లను పంపిణీ చేసింది. వీటిని స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుడు పలికల జయరాం చేతులమీదుగా పంపిణీ చేశారు. స్పోర్ట్స్ కిట్లను కూడా త్వరలో అందజేస్తామని సంస్థ ప్రతినిధి మున్నా తెలిపారు కార్యక్రమంలో ఎస్‌వో రజనీకుమారి, ఎస్‌జీఎఫ్. సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల అవసరాలు తీర్చాలి


సమీక్ష నిర్వహిస్తున్న చైర్‌పర్సన్ రాజలక్ష్మి

ఇచ్ఛాపురం: ప్రజల అవసరాలు, సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో వైఏపీనీడ్స్ జగన్ కార్యక్రమంపై సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో సోమవారం సమీక్షించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి సంబంధించిన సర్వేను శతశాతం పూర్తి చేయాలన్నారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు ప్రకాశరావు పట్నాయక్, జేసీఎస్ కన్వీనర్ సాలిన ఢిల్లి, ఎంఎల్‌వో సందీప్ పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం


మాట్లాడుతున్న ఎంపీపీ నిమ్మన దాస్

సోంపేట: సోంపేట మేజర్ పంచాయతీలోని జగనన్న కాలనీలో స్థలాలు పొందిన లబ్ధిదారులు గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎంపీపీ నిమ్మన దాస్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఇళ్ల స్థలాలు పొందిన లబ్ధిదారులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యుడు పొడుగు కామేష్, ఎంపీడీవో బి.వెంకటరమణ, హౌసింగ్ ఏఈ శివరామకృష్ణ, ఈవో వరప్రసాద్ పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

పలాస: పెద్ద నీలావతి గ్రామంలోని యూవీవీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రంథాలయంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు ఐటీ ఫౌండేషన్ స్టడీ మెటీరియల్‌ను సోమవారం ఉచితంగా అందజేశారు. 6, 7, 8 తరగతి విద్యార్థులకు గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూవీవీ అధ్యక్షుడు ఇసాకోటి జోగారావు, ప్రధాన కార్యదర్శి బొడ్డు చిన్నారావు, గ్రంథాలయం నిర్మాణ కమిటీ కన్వీనరు కుత్తుం ప్రకాశరావు పాల్గొన్నారు.

రథాయాత్రను విజయవంతం చేయండి


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ శ్రీరామమూర్తి తదితరులు

నందిగాం: బీసీల రాజ్యాధికారం కోసం చేస్తున్న మరో స్వాతంత్ర్య పోరాట రథాయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి కోరారు. రథాయాత్రకు సంబంధించిన గోడపత్రికను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల ఏడో తేదీ ఇచ్ఛాపురంలో ప్రారంభమయ్యే యాత్ర ఆదే రోజు సాయంత్రం టెక్కలి చేరుకుంటుందన్నారు. జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు పిట్ట చంద్రవతిరావు, చిన్ని జోగారావుయాదవ్, అమిరుల్లాబేగ్, కింతలి రాము, కాళ్లవేణు ఉన్నారు.

సచివాలయ వ్యవస్థతో విప్లవాత్మక మార్పులు

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

కవిటి: గ్రామ సచివాలయాల ఏర్పాటుతో ప్రజానీకానికి ప్రభుత్వసేవలు అందుబాటులోకి రావడం ద్వారా విప్లవాత్మక మార్పులకు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. కవిటి–3 సచివాలయం పరిధి చిన్న ఎర్రగోవిందపుట్టుగలో నిర్మించిన సచివాలయ భవనాన్ని ఎమ్మెల్సీ నర్తు రామారావుతో కలిసి సోమవారం ప్రారంభించారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో గ్రామీణులకు మండలకేంద్రాలకు వెళ్లే అవసరం లేకుండా ఉన్నచోటే ప్రభుత్వ సేవలు పొందే అవకాశం లభించడం ఆనందదాయకమని ఎమ్మెల్సీ రామారావు అన్నారు. పార్టీ నేతలు కె.ప్రకాష్, పూడి లక్ష్మణరావు, దేవరాజ్‌సాహూ, పి.నీలాచలం, పి.శేఖర్, మానేక శంకర్ పాల్గొన్నారు.


సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

అన్నదాతకు తుఫాన్ భయం


టెక్కలి: సంతబొమ్మాళి మండలం తాళ్లవలసలో రైతులను అప్రమత్తం చేస్తున్న వ్యవసాయ ఉన్నతాధికారులు తిరుమలరావు, అప్పారావు


టెక్కలి: రైతులకు ఇబ్బందుల్లేకుండా కళ్లాల్లో ఉన్న ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్న అధికారులు


వజ్రపుకొత్తూరు రూరల్: వరి కుప్పపై పరదా కప్పుతున్న యువకులు

ఇచ్ఛాపురం రూరల్, టెక్కలి, వజ్రపుకొత్తూరు రూరల్, కాశీబుగ్గ: మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో సోమవారం వర్షం పడడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందారు. కోతలు పూర్తయి పొలాల్లో ఉన్న వరిచేనును కాపాడుకోవడానికి లేనిపోని ఇబ్బందులు పడ్డారు. పొలాల్లో ఉన్న వరి పనలను గట్లపైకి చేర్చారు. కాగా తుఫాన్ నేపథ్యంలో అధికారులు గ్రామాల్లో పర్యటించి ప్రజలు, రైతులు, మత్స్యకారులను అప్రమత్తం చేశారు. వజ్రపుకొత్తూరు మండలం అక్కుపల్లి శివసాగర్, గుణుపల్లి, మోట్టూరు, నువ్వలరేవు, డోకులపాడు సముద్ర తీరాల్లో అలలు ఉవ్వెత్తున ఎగసి పడుతున్నాయి. దీంతో మత్స్యకారులు భయాందోళన చెందుతున్నారు. మరో వైపు వ్యవసాయాధికారులు గ్రామాల్లో పర్యటించి తుపాన్ ప్రభావంపై రైతులకు అప్రమత్తం చేశారు. టెక్కలి వ్యవసాయ శాఖా ఏడీ బి.వి.తిరుమలరావు, సహాయాధికారి ఆర్.అప్పారావు తదితరులు టెక్కలి నియోజకవర్గంలో పర్యటించి రైతులకు సూచనలు అందజేశారు. అలాగే ఇప్పటికే నూర్పు చేసి కళ్లాల వద్ద ఉన్నటువంటి ధాన్యం బస్తాలను హుటాహుటీనా మిల్లులకు తరలించారు. రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం పూర్తిగా రైతులకు అనుకూలంగా ఆదేశాలు జారీ చేశారని ఏడీ తిరుమలరావు వెల్లడించారు.

ఉపాధి పనులు ప్రారంభం


పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం రూరల్: బలరాంపురం పంచాయతీలో ఉపాధి హామీ పథకం పనులను సోమవారం ప్రారంభించారు. పనులు ప్రారంభించిన వైఎస్సార్‌సీపీ నాయకుడు బదకల మోహన్‌దాస్ మాట్లాడుతూ.. అర్హులైన వారందరికీ జాబ్ కార్డులు ఇచ్చి వంద రోజుల పని దినాలను కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఉపాధి ఏపీవో పి.శ్రీనివాసరావు ఉన్నారు.

భవిత కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి


మాట్లాడుతున్న శ్రీనివాసరావు

పలాస: దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన భవిత కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పలాస ఎంఈవో శ్రీనివాసరావు అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో దివ్యాంగుల తల్లిదండ్రులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రం ప్రాధాన్యతను వివరించారు. ఎంఈవో–2 సత్యం, ఐ.ఇ.ఆర్.టి రవి పాల్గొన్నారు.

ట్యాంకర్ ప్రారంభం

కాశీబుగ్గ: మహిళా సంఘం సభ్యులకు మంజూరైన సెప్టిక్లీన్ ట్యాంకర్‌ను చైర్మన్ బళ్ల గిరిబాబు సోమవారం ప్రారంభించారు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్‌లో భాగంగా ఎస్సీ కార్పొరేషన్ వారు ఆసరాల వరలక్ష్మి నేతృత్వంలోని ఐదు మంది గ్రూపు సభ్యులకు ట్యాంకర్‌ను మంజూరు చేశారు. రూ.31 లక్షల విలువైన వాహనాన్ని రూ.15 లక్షల సబ్సిడీతో మంజూరై చేయడంపై సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్రకుమార్, కౌన్సిలర్‌లు బోనెల రాము, దున్న సత్యం, కో–ఆప్షన్ సభ్యుడు బమ్మిడి సంతోష్‌కుమార్ ఉన్నారు.


ట్యాంకర్‌ను ప్రారంభిస్తున్న గిరిబాబు

ఓటు హక్కుపై అవగాహన

వజ్రపుకొత్తూరు: కొమరల్తాడ గ్రామంలో సోమవారం అభ్యుదయ సేవా సంఘం యువతకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. 18 ఏళ్లు నిండిన యువతీ , యువకులను గుర్తించి ఇంటింటికీ వెళ్లి వారికి ఓటు విలువను తెలియజేశారు. కొత్త ఓటరుగా నమోదుకు 30 మంది దరఖాస్తులను పంచాయతీ కార్యదర్శికి అందించారు. పంచాయతీ కార్యదర్శి ఉష, సేవాసంఘం అధ్యక్షుడు తామాడ లక్ష్మణరావు, మండల మహేష్, పాపారావు, శ్రీనివాసరావు ఉన్నారు.


దరఖాస్తులను అందజేస్తున్న సేవా సంఘం ప్రతినిధులు

మృతుని కుటుంబానికి పరామర్శ

కంచిలి: బొగాబెణి గ్రామానికి చెందిన బేసి సునీల్, బెల్లుపడ పంచాయతీ బిన్నళకొత్తూరు గ్రామానికి చెందిన బుద్దాల చంద్రశేఖర్ ఇటీవల మృతి చెందారు. వీరి కుటుంబ సభ్యులను ఎంపీప పైల దేవదాస్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. ఆయనతోపాటు బొగాబెణి, బెల్లుపడ సర్పంచ్‌లు గణప సింహాచలం, అయిధం జయక్రిష్ణ, మండల జేసీఎస్ కన్వీనర్ కొణపల సురేష్, కేసరపడ వైఎస్సార్‌సీపీ నేత కప్పల యుగంధర్ ఉన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు సత్కారం

ఇచ్ఛాపురం: స్థానిక స్వచ్ఛందసంస్థ అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు సోమవారం సత్కరించారు. వారి సేవలను కొనియాడారు. బాలకృష్ణ, సుబ్బారావు సహకారంతో నూతన వస్త్రాలను అందజేశారు. క్లబ్ ప్రతినిధులు బత్తుల వెంకటరమణ, ఉమాశంకర్, గోపీనాథ్, బుజ్జి, సత్యమయ్య, యోగి రవి, లోహిదాస్ పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే ప్రజలకు సంక్షేమం సాధ్యమని ప్రజాప్రతినిధులు అన్నారు. 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని టెక్కలి, ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తించాయన్నారు. నిరంతరం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం జగన్‌కు అండగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా సంక్షేమ డిస్‌ప్లే బోర్డులను ఆవిష్కరించారు.


కవిటి మూడో సచివాయలంలో పార్టీ జెండాను ఎగురవేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు


కంచిలి: కొక్కిలిపుట్టుగలో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు


సంతబొమ్మాళి: మేఘవరంలో పార్టీ జెండాను ఎగరవేస్తున్న కేంద్రమాజీ మంత్రి కిల్లి కృపారాణి, జెడ్పీటీసీ సభ్యుడు వసంతరెడ్డి


కోటబొమ్మాళి: బంజరుపేటలో జెండా ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నూక సత్యరాజ్


టెక్కలి: పెద్దసాన గ్రామంలో మాట్లాడుతున్న సమన్వయకర్త దువ్వాడ వాణి